

# ప్రాప్తం

నూకాలుకు ఉత్తరం వచ్చింది. అదెక్కడి నుంచో దానికి తెలుసు. కాని అందులో ఏముందో తెలుసుకోవాలి. మేడమీద గదిలో అమ్మాయి ఒక్కత్తే ఉండే సమయం చూసుకుని నూకాలు చీపురు తీసుకుని అక్కడికి వెళ్ళింది.

"నీకో వందమార్లు చెప్పేను అలా చీపురు కట్ట పుచ్చుకుని నామీదకి దండెత్తొద్దని. నేను లేనప్పుడొచ్చి తుడిచి వెళ్ళిపోలేవూ?" కసురుకుందా అమ్మాయి.

నూకాలుకు అమ్మాయిగారి కసుర్లూ, విసుర్లూ అలవాటే. అందుకే అది "పొన్నేం డమ్మా. రేపట్నుంచి అనాగే మీర్లేనప్పుడు తుడిసేసెల్లిపోతాను" అంది కుర్చీ, బెంచీ, మంచం అటూ ఇటూ లాగేస్తూ, పనిమంతురాలైన ఇల్లాలి ఒడుపుతో.

"నీ మొహం కాదూ, రోజూ యిలాగే అంటావు" అంది అమ్మాయి కోపంగా. "ఆ కుర్చీ యిటువేపు వెయ్యి. ఎక్కడిది వక్కడ ఉండాలికదా!"

అమ్మాయికి అందుకే కోపం. నూకాలు గది తుడవడానికొచ్చిందంటే అది వెళ్ళే వేళకు దక్షయజ్ఞం లాగ చేసిపెడుతుంది.

"అమ్మాయ్‌గోరూ!"—మొహం అంతా నిండుగా నవ్వుతూ "ఇది సదివి సెప్పరూ?" అంది కొంగు ముడి విప్పుతూ.

"ఏవిటది?"

ఉసిరికాయంత కొంగుముడి జాగ్రత్తగా విప్పి ఉండగా అయిపోయిన కార్డు అమ్మాయి

ప్రేమాభిమానాలు ఉంటాయి. కాదనేవారూ ఉండరు. అయినా ఉన్నాయని తెలుపుకొనడం అవసరం అవుతుంది అనేక సందర్భాలలో పెటుపోతలద్వారా ఆలాంటిది సాధ్యమైతేమాత్రం ప్రేమాభిమానాలు చిరకాలం నిలవలేవు, మరి.

చేతిలో పెట్టింది.

"అఘోరించినట్టే ఉంది. దీనికేవైనా ఆకారవూ,అర్థవూ ఉంచేవా?"అందాఅమ్మాయి ఆ కార్డు ఉండ విప్పి సాపు చెయ్యడానికి ప్రయత్నిస్తూ.

నూకాలు నాలుక్కొరుక్కుంది.

"తొమ్మిదో తారీకు సింహాద్రి యింటి కొస్తున్నాడుట. రెండు రోజు లుంటాడుట."

"తొమ్మిదా?" అంది నూకాలు ఒక నిమిషం ఆలోచించి.

"ఊఁ."

"ఏవోరఁ వైందండీ?"

"సోమవారం."

"సొంవోరఁవా? ఇయ్యాల పు క్కు రో రం గదండీ. సుక్కురోరం, శనివోరం, ఆదోరం. మూాడ్రోజు లున్నాయన్నమాట మద్దిన" అంది నూకాలు లెక్క పెట్టుకుంటూ, బుగ్గన చూపుడు వేలుంచి.

చెక్కిన రాతిబొమ్మలా ఉంటుంది అనుకుంది అమ్మాయి దాన్ని చూసి.

"రెండేళ్ళయింది వాడు మిలిటరీలో చేరి పోయి. రెండేళ్ళు ఉన్నదానివి మూడు రోజులు ఉండలేవు టే?" అంది అమ్మాయి నవ్వి.

ఆ అమ్మాయి నవ్వితే బాగుంటుంది, రాణీలా గుంటుంది అనుకుంది నూకాలు. "ఎన్ని గంటలకి వస్తాడండీ?" అంది మాట మార్చి.

"సాయంత్రం మెయిల్లో. స్టేషన్‌కి వెళ్తావా?"

"ఎందుకండీ ఆడికేటి యిల్లు తెల్దనా? నేక పోతే టేసినుకాడి కొచ్చినోడు యింటికి రాడనా?" అంది నూకాలు మొహం పక్కకు తిప్పుకుని ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ. అబ్బాయి గారు ఆదెక్కడ్నుంచో విమానంలో వచ్చినప్పుడు స్నేహితురాళ్ళకు కాఫీ ఇప్పించడం, అమ్మాయి గారు బొంబాయి వెళ్ళడం దానికి తెలుసు.

అమ్మాయికోపం వచ్చింది. "కబుర్లు కట్టిపెట్టి పని చూసుకో. వేగిరం వెళ్ళు. ఫో" అంది.

నూకాలు నిప్పులమీద నడుస్తున్నట్టు పరుగెడుతూ ఇల్లు చేరింది, వీధి కొసనుంచే "అత్తా!......అత్తా!......" అని కేకలేస్తూ.

ఎల్లమ్మ నులక మంచమ్మీద పడుకుని కునుకుతూంది. ఎల్లమ్మ పని చెయ్యదు. అది పెద్ద మేస్త్రీ భార్య. మిలిటరీలో ఉద్యోగం కొడుక్కి. "నా వెందుకు పని సెయ్యాలా?" అంటుంది దర్జాగా.

"అత్తా! నీ కొడుకొస్తాడంట" అంది నూకాలు పొంగిపోతూ.

"నిజఁవే? ఎప్పుడు? ఎప్పుడొస్తాడు?

# ప్రాప్తం

ఎప్పు......" ముసలిదాని ఆనందానికి హద్దు ల్లేవు.

"సోఁవారం. సోఁవారం వొస్తాడంట. ఇంకా మూాడ్రోజులుంది....."

ఎల్లమ్మ గబా గబా ఆవతలికి వెళ్ళిపోయింది ఎమర్జెన్సీ న్యూస్ బులెటిన్‌లో ప్రసారం చెయ్యడాని కి వార్త. నూకా లొక్కర్తీ మిగిలిపోయింది ఆ చుట్టు గుడిసెలో.

'రెండేళ్ళమట్టీ వా నొక్కదాన్నే గందా!' అనుకుంది ఆలోచనగా. సోంవారం వస్తాడట. అమ్మగారు పండుక్కిచ్చిన చిలకాకు పచ్చ కోకున్నాది. అమ్మాయిగారు కుట్టు సరిగ్గా లేదని యిచ్చేసిన ఎర్ర జాకట్టున్నాది. పచ్చకోక కట్టుకుని ఎర్ర జాకిట్టు యేసుకుంటే "సిలక నాగున్నావే" అన్నా డోపాలి. ఆడి మనసుకి నచ్చినట్టు సెయ్యాల. రెండు రోజులే ఉంటాడంట. ఆ రెండ్రోజులు సేసినయి మళ్ళీ సెలవొచ్చేవొరకూ గేపకం ఉండాల. అమ్మగార్ని జీతంలో యిరగ్గోసుకోమని బతిఁవలాడితే ఓ రూపాయిత్తారు. సెజ్జ బూర్లొండుతా. సెజ్జ బూర్లంటే పడిసత్తాడు, రాఁవుడుగోరి అప్పమ్మ నడగాల ఓ పోటేసి పెట్టమని. రొండు రోకల్లాడితేగాని నలిగి సావవ్...

"అట్టా సూతూ్తండిపోయినావేటి? నీ ల్లాట్రా" అని ఎల్లమ్మ అరిచేవరకు నూకాలు ఈ లోకంలోలేదు. ఉలిక్కిపడి బిందె తీసుకుని వీధి కొళాయివేపు నడిచింది. ఎల్లమ్మచేసిన ప్రసారం అందరికీ అందిందేమో దారి పొడుగునా అందరూ అడుగుతూనే ఉన్నారు "సిఁవాద్రి వొస్తాడంట?" అని. నూకాలు గంగడోలులా తలూపుతూనే ఉంది. దానికి నోట మాట రావడంలేదు!

వస్తాం దొస్తాందనుకున్న సోమవారం రానే వచ్చింది. నూకాలూ, ఎల్లమ్మా నూర్పిళ్ళప్పుడు చేసేంత హడావిడి చేస్తున్నారు. ఆదివారం సంతలో సజ్జలూ, బెల్లం కొనుక్కొచ్చింది నూకాలు అమ్మగారి దగ్గర అప్పు పుచ్చుకుని.

"ముంతలో మూడు రూపాయిలు దాచినాను. సన్నబియ్యంవాట్రా. నా కొడుకు ఆ దబ్బ నాల్నాటి బియ్యం తిన్నేడు" అంది ఎల్లమ్మ.

"మరేఁ! మిలట్రీలో ఆడికి సన్నబియ్యం కూడూ అవుపాలూ యేసి యెడతారు?" అంది నూకాలు ఎత్తిపొడుపుగా.

**నిడదవోలు మాలతి**

"నీ పెడసంర బుద్ధి ఆడొచ్చే అణచాల" అంది ఎల్లమ్మ కసిగా.

"రానీ" అంది నూకాలు. అంతలోనే ఎదలో ముల్లయి తగిలింది ఏదో. "రానీ....రానీ...." అంది మెల్లిగా తనలో తను గొణుక్కుంటున్నట్టు.

"నువ్వీ నువ్వీ పోటేత్తే ఏనాటికి నలిగేను! యెయ్ దబదబ నాలుగు పోట్లు." కసురుకుంది అప్పమ్మ, వీధివేపు దృష్టి ఉంచి రోకలాడిస్తున్న నూకాల్ని.

"అదిగాదే ఆ డొచ్చినట్టుంటేనూ..." అంది నూకాలు క్షమార్పణ చెప్పుకుంటూ.

"తోటకూరగాదూ! సాయంతరేఁల బండికి మజ్జానఁవే వచ్చేసినట్టుందా?" అరిచింది అప్పమ్మ.

నూకాలు ఊపిరి తెచ్చుకుని "ఉస్....ఉస్" అంటూ పోటెయ్య సాగింది, ఒక్కొక్క పోటూ సోల్జర్ బూటులా వినిపిస్తుంటే. లోపల ఎల్లమ్మ పొయ్యరాజేసి మూకుడు పొయ్యిమీద పెట్టింది. నూకాలికి జ్ఞానం తెలిసేక అత్తని పొయ్యిదగ్గర చూడడం దాని కిదే మొదలు. 'మరి కొడుకు....' అనుకుంది. ఈపాటి అదృష్టానికి మాఁవెప్పుడూ నోచుకోలేదు మరి. దానికి సన్నగా నవ్వొచ్చింది.

"నువ్వలా ముసి ముసి నవ్వు నవ్కుంటా కూసో. నేఁ పోతా" అంది అప్పమ్మ అస్త్ర సన్యాసం చేస్తూ.

"వేదులే. రా, రా. రెండు పోట్లేస్తే అయిపోతాది" అంది వెనక్కుంచిన బెల్లపుముక్క కూడా పడేస్తూ. బూరెలపిండి అత్త కిచ్చేసి మళ్ళీ అమ్మగారింటికి పరుగెత్తింది నూకాలు. అమ్మగారు చిటపట లాడేరు—"ఇంకా ఒంటి గంటేనా కాలేదు. అంట్లు తోమేసి వెళ్ళిపోతే మళ్ళీ కాఫీ గిన్నెలుండిపోవూ? అవి నేను కూచుని కడుక్కోనా?" అంటూ.

నూకాలు పరిదీన వదనయై నిలుచుండిపోయింది. "కాదమ్మగోరూ! ఇంటికాడ సిన్న పనుంది యియాల" అంది.

"ఇవాళ సింహాద్రి వస్తాడమ్మా" అంది వాళ్ళమ్మాయి, ఆ ఒక్క ముక్కలోనూ పూర్వాపరాలు విశదం చేస్తూ.

"సరేలే. ఏదో వేళప్పు డొచ్చి ఆ కాఫీ గిన్నెలు కడిగేసి పో" అందావిడ దయదలిచి.

నూకాలు సంతోషంగా "సరేనండీ" అనేసి మళ్ళీ పాపుగంటలో ఇంటిదారి పట్టింది. సగం దారి వెళ్ళేసరికి దానికి జ్ఞాపకం వచ్చిందేమో మళ్ళీ వెనక్కొచ్చింది.

"అమ్మాయ్‌గారూ!" అంది తలుపు చాటునుంచి.

చదువుకుంటున్న అమ్మాయిగారు తలెత్తి చూశారు, "ఏం?" అని.

"రొండు సంపెంగ పూలు కోస్కుంటా

(తరువాయి 58 వ పేజీలో)

వండి" అంది ఆశగా. అమ్మాయి చిరాకు ప్రదర్శించింది. " నీ కెప్పుడూ నా సంపెంగ చెట్టుమీదే కళ్ళు. కావలిస్తే కొనుక్కో కూడదూ?"

"ఒక్క రోజేనండి. బజార్లో ఐతే వోడి పోయుంటాయండి" అంది దీనంగా.

"సరేలే" అంటూ తను పొద్దున్నే కోసి సాయంత్రం పెట్టుకోడానికని దాచుకున్న దండ దానిమీదికి విసిరింది. నూకాలు మురిసిపోతూ ఆ దండ అందుకుని మళ్ళీ ఇంటివేపు పరుగు పెట్టింది. దాని మనసు ఇవాళ దాట్లగుర్రంలా ఉరకలు పెడుతూంది.

ఇంటిదగ్గర చాలామటుకు ఎల్లమ్మ వంట పూర్తి చేసింది. కాని నూకాలుకు సంతృప్తి కలగ లేదు. మళ్ళీ మళ్ళీ చూడసాగింది, ఒక్కొక్కటే. అరకోడి కూర చేసింది. చేపలపులుసు చేసింది. అమ్మగారు రెండు రోజులక్రిందట ఇచ్చిన ఊరగాయ ముక్క జాగ్రత్తగా దాచిపెట్టింది. సన్నబియ్యం అన్నం మల్లెపువ్వులా వార్చింది.

'మూడు రోజులు రెయిల్లోనే అవుతా దంట. ఎప్పుడు తిని ఉంటాడో? రెయిల్లో ఏటి దొరుకుతాది. సాంబారు అన్నం పొట్లాలు ఆళ్లే కలిపి కడతారంట. శ. నేకపోతే కారేజీ పుచ్చుకుంటే రూపాయీ ముప్పై య్యైదు పైసలు పుచ్చుకుని రొండు మెతుకు లెడతార్ట' అని బాధ పడింది. 'పోనీ, ఇంకేదేనా చేదునా?' అని మనసు పీకింది. దండు బజారులో ఓ బేడ బంగాళదుంపలు తీసుకొచ్చి వేపుడు చేస్తేనో? అని మనసు ఉవ్విళ్ళూరింది. చూరులో పెట్టిన డబ్బిలోంచి ఓ బేడ తీసుకుని, "శే విప్పుడే వొస్తా. వొంట సూస్తుండు" అంటూ అత్తకు పురమాయించి నూకాలు దండు బజారువేపు మాయమైంది.

"ఎక్కడికే యిప్పుడు?" అంటున్న ఎల్లమ్మ మాటకు అది జవాబు చెప్పనేలేదు.

# ప్రాప్తం

(8 వ పేజీ తరువాయి)

పది నిమిషాల్లో నూకాలు బజార్నుంచి బంగాళాదుంపలు తేవడం, కూర చెయ్యడం అన్నీ ముగించింది. పెద్దాసుపత్రి గంట స్తంభంలో మూడు చూపించేవేళకు కనీసం ఆరు మార్లైనా వీధి చివరదాకా వెళ్ళి వచ్చివుంటుంది. రైళ్ళు రోజూ ఆలస్యంగా వస్తాయిగదా, ఒక్క రోజు ఓ గంటముందు రాకూడదూ అనిపించింది. కాలు కాలిన పిల్లిలా అది రంగులరాట్నం తిరుగు తుంటే ఎల్లమ్మ నవ్వుకుంది. "యాది సివర్దాకా వొచ్చినోడు యింటికి రాడంటే? అట్టా తిరుగు తున్నావు?" అంది.

నూకాలు కోపోద్రతంచేత మాటాడలేదు. మళ్ళీ వీధి చివరిదాకా వెళ్ళి అక్కడున్న రిక్షా వాణ్ణి అడిగింది—"అన్నా, మేలుబండి యింకా రానేదా?" అని.

"నేదప్పా! గంటన్నర నేటంట" అన్నాడు రిక్షావాడు దిక్కులు చూస్తూ.

"శ. ఎదవ బల్లు" అని తిట్టుకుంది కసిగా. గంటన్నర తరవాత అదే చోట మరో రిక్షావాడు మేలుబండి వచ్చి వెళ్ళిపోయిందని చెప్పాడు నూకాలికి. సింహాద్రి వచ్చిన జాడమటుకు లేదు.

మేనకోడల్ని వేళాకోళం చేసిన ఎల్లమ్మ కూడా కొడుకోసం వీధి చివరిదాకా వెళ్ళి చూసి రాకుండా ఉండలేకపోయింది. ఉస్సూరను కుంటూ ఎందుకు రాలేదో ఊహించడానికి ప్రయత్నిస్తూ గుడిసె ప్రవేశించిన వాళ్ళిద్దరికీ ఓర ఒంపుగా ఉన్న తడిక తోసుకుని లోపలికి వెళ్ళి సుష్టుగా విందు ఆరగించి వస్తున్న ఓ గ్రామసింహం ఎదురైంది. నూకాలికి గానీ, ఎల్లమ్మకి గానీ ఆ ఊర కుక్కను కొట్టాలనిపించ లేదు. తడిగుడ్డలో చుట్టిన సంపెంగ పూవులు వాడిపోయి మొహం వేలవేసేయి. నూకాలు కొత్త చీరె నలిగిపోయింది.

మర్నాడు దాని మొహం చూసి, "రాలే దేమిటే?" అంది ఇంటి వాళ్ళమ్మాయి.

"నేదండి" అంది నూకాలు నిరావ యంగా. ఆ రోజు కూడా మధ్యాహ్నం ఊర కుక్క విందు కొచ్చింది వాళ్ళ గుడిసెకు. తన కోసం కాచుకొన్న గంజి దానికి పోసి చూస్తూ కూచుండిపోయింది నూకాలు.

ఆ రాత్రి ఎవరో పిలిచినట్టయి ఉలిక్కిపడి లేచింది నూకాలు. "ఎవరే?" అంది ఆ పిలు పుకే మేలుకొన్న ఎల్లమ్మ.

"ఎవురది?" అంది నూకాలు అత్తమాట యాంత్రికంగా ప్రతిధ్వనిస్తూ.

"నే నేనే" అన్నాడు సింహాద్రి లోపలికొస్తూ.

"వుప్పుడేడ్నుంచి? ఇంత రేత్తిరి?" అంది నూకాలు ప్రమత్తురాలై. అప్పుడు రాత్రి రెండు న్నర అయింది.

సింహాద్రి ఎల్లమ్మ మంచం దండెమీద కూచుని బూట్లు విప్పుతూ, "పాసింజర్లో వొచ్చినా. లేటయింది. ఎదవ బండి. నాటుబండి నయం దానికన్నా" అన్నాడు.

"అవ్తే నిన్న నెందు కొచ్చినావు కావు?" అనడిగింది ఎల్లమ్మ, అంతవరకు ఆనందాతిరేకం చేత మూగవోయిన మనసు మెల్లిగా తెరుకోగా.

"నిన్నే వచ్చినా. అనకాపల్లికాడ మావోడే ఓడు దిగాడు. ఆడితో నన్నూ దింపాడు. 'ఒద్దురా! తరవాత వొస్తా' అంటే యింటేనా?" అన్నాడు తనకు అంతటి ఉదాత్తుడైన స్నేహి తుడు దొరికినందుకు కించిత్ గర్వం వెలి బుచ్చుతూ.

మర్నాడు పొద్దున్న పనిలోకి వెళ్ళబోతున్న నూకాల్ని ఆపి "మా సెడ్డ ఆక లేసేస్తుంది. తినడానికేటేనా పెట్టెల్లు. ఏ మజ్జాన్నం వొస్తావో?" అన్నాడు సింహాద్రి.

నూకాలు నిస్సహాయంగా చూసి పొయ్యి వెలిగించింది. నూకాలు గంజి కాచి ఉప్పేసి సింహాద్రి కందిస్తుంటే దాని కళ్ళ నీళ్ళు తిరి గేయి.

"నిన్న నువ్వొస్తావని ఏటేటో సేసింది. నువ్ రానేలేదు" అంది ఎల్లమ్మ.

"ఏటిస్తే ఏటుందే, అంతా నీ సేతిలో ఉంది గానీ" అన్నాడు నూకాల్తో మెల్లిగా.

"నీ మొకంతే" అన్న నూకాలు మాటలో తీవ్రతకు సింహాద్రి త్రుళ్ళిపడ్డాడు. వాడిది మిలిటరీ డిసిప్లిన్. 'కమనీయ భూమి భాగములు లేవెపడి యుండుటకు దూది పరుపులేల' అని పోతన్నగారు చెప్పారని వాడికి తెలీదు. కానీ వాడి అభిప్రాయం అదే! ★

# ఉత్తరాలు

(2 వ పేజీ తరువాయి)

బాలబాలికల ప్రత్యేక సంచిక చూడ ముచ్చ టగా ఉన్నది. ఈ సంచికలోని అన్ని కథలు చాల బాగున్నవి. కథలను బట్టి నిర్ణయించిన మూడు బహుమతులు సమంజసముగా ఉన్నవి. ముఖ్యముగా డి. ఎస్. రామమూర్తిగారు వేసిన స్వర్గీయ శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారి త్రైవర్ణ చిత్రము వన్నెంతో ఆకర్షించింది. చిత్రకారు నకు, మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.

—ఎమ్. ఎ. వదూద్
( రాజమండ్రి )

## కౌసల్య

ఉగాది నవలల పోటీలో ద్వితీయ స్థానాన్ని ఆక్రమించిన శ్రీ పోలాప్రగడ సత్యనారాయణ మూర్తిగారి 'కౌసల్య' సీరియల్ కథాకథన విధానం బాగుంది. చదువుతున్నకొద్దీ ఇంకా చదవాలనిపిస్తూ సీరియల్ కథకు కొద్ది పేజీలే కేటాయించడంవల్ల సంపాదకులమీద ఎక్కడ లేని కోపం వస్తున్నది.

—మాడభూషి రంగాచార్యులు
( ఝాన్సీ )

• • •

ఈ వారం (12—8—64) ప్రచురిత మయిన 'అమర సౌభాగ్యం' తమిళకథ బాగులేదని వ్రాయడానికి విచారిస్తున్నాను.

అట్లా ఏ తండ్రీ తన కూతురికి ద్రోహం చేయబోడు. ఇది వాస్తవానికి చాల దూరములో ఉన్నది.

—ఎమ్. నాగేశ్వరరావు
( పెద్దాపురం ) ★